కథానిక

# లావణ్యమయ జీవితం

—వారణాశి వెంకట రమణమూర్తి

మురళి అతని భార్య లావణ్య నాకు స్నేహితులయ్యారు. ప్రభాకర్ ద్వారా. ప్రభాకర్ నా ముఖ్య స్నేహితులలో ఒకడు. నేనంటే చాలా గౌరవం, అభిమానమున్నూ.

మురళి, లావణ్య ఒక ట్యుటోరియల్ కాలేజి నడుపుతున్నారు, అతడు మగపిల్లలకు ఆమె ఆడపిల్లలకు కోచింగ్ యిచ్చేవారు. అసలు వారి చరిత్ర చాలా రొమాంటిక్. అదంతా మనకిప్పుడెందుకు కాని, వారిద్దరూ గురుశిష్యులై, కాలక్రమాన భార్యా భర్తలై, ఇప్పుడు మరి కోవర్కర్సుగా కూడా జీవితాన్ని సాగిస్తున్నారు. ఆరోజు లావణ్య మాకు టీ కలిపి యిచ్చింది. చాలా చనవుగా, మర్యాదగా మాట్లాడింది. మురళి కూడా చాలా మర్యాదస్తుడూ, మేనర్సున్నవాడూ.

ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే. మా ఆవిడకి చదువు రాదు. నేనెంత అభ్యుదయ జీవితం కావాలని బయట కబుర్లు చెప్తానో, అంతకంతకి మా యింటికి వచ్చేటప్పటికల్లా, ఓ పల్లెటూరి కొంపకిమల్లే తయారయ్యేది.

శ్యామలాదేవి గారికి చదువు రాదని చెప్పటానికి, నేను గర్వపడాలనో, సిగ్గుపడాలనో అర్థం కావటం లేదు. గర్వమెందుకనుకుంటారు, ఒక కారణం వుంది ఆమెకు చదువు రాకపోవటం వల్లనేమో—కొన్ని విషయాలలో మాత్రం- "అయాం, యువర్ మోస్టు ఒబీడియంట్ సర్వెంట్"—అన్నట్టుండేది. శ్యామల నాకు దగ్గర బంధువేలెండి. చిన్నప్పుడు—అంటే చెడ్డీలు కట్టుకునే రోజుల్లో— ఎడమ చేతి బొటనవ్రేలు నోట్లో పెట్టుకుని కుడి చేత్తో గిలకని పుచ్చుకుని దసరా రోజుల్లో మాయింటికి, పిల్లలందరితో కలిసి వస్తూండటం నాకు బాగా జ్ఞాపకం. తోటిపిల్లలతో గిలక లుచ్చుకుని తిరగటంవల్ల నాలో ఒక పెద్ద దురభిప్రాయం కలిగిపోయింది, కనీసం ఆమె నాలుగో క్లాసయినా చదువుతూండదా అని. అబ్బే! వాళ్ళ మాస్టారు, 'క' గుణింతం రాసి దిద్దమంటే, ఒకసారి దిద్దినట్టే దిద్ది, వంటివ్రేలు చూపించి, ఆ వారిని అటే వెళ్ళిపోయేదిట. వాళ్ళబడి ఎదురుగుమ్మమే మా అత్తవారి దొడ్డిగుమ్మం కావటంవల్ల, ఆమెకు మరీ సునాయాసమయింది.

ఏదయినా పండగొస్తే— నాకు కాబోయే మామగారినని కలగని కాబోలు— ఆయన భోజనానికో కేకేసి వెళ్ళిపోయేవాడు. నేను కాబోయే భర్తనని కాబోలు— వాళ్ళింటికి వెళ్ళినప్పుడల్లా— తడికెల సందులోనుంచి, నాకేసి ఓ చూపు పారేసేది. కాని నేను కలలో కూడా— ఆమె నా అర్థాంగి అవుతుందని కాని, నేనాయన అల్లుణ్ణవుతానని గాని— అనుకోలేదు. అంతా విధి.

అలాగని తెలివితేటలేమన్నా తక్కువా? అఖండం. మా యింటికామె ఒక రకమయిన డిక్టేటరనే చెప్పాలి. ఫైనాన్సు, హోమూ ఆవిడ చేతులో వుంచుకుంది. ఫుడ్డండ్ ఎగ్రికల్చర్, లా, లేబర్, వర్క్సు (మైన్సు లేవులెండి!) పవర్ యిత్యాదులు మా అమ్మగారి చేతులోనూ. ఒక్క ఫారిన్ ఎఫైర్సులో మట్టుకు నీ యిష్టం వచ్చినట్లేడవమన్నారు.

మళ్ళీ మాయింట్లో ఎన్ని గ్రూపు పాలిటిక్సు! మా అమ్మ, నా సతీమణి, మా అమ్మాయి ఒక గ్రూపూ; నేను, నా కొడుకూ ఒక గ్రూపూ. మనం ప్రపోజలు పెట్టినా-వాళ్లు "వీటో" చెయ్యడం; ఇలావుంది వ్యవహారం.

దానికి చదువు చెప్పించాలని నాకు చాలా ఆశగా వుండేది. కాపురానికివచ్చిన ఓ ఏడాది దాకా చదువు సాగదుకదా! తరువాత ఆర్నెల్లు మెటర్నిటీ లీవూ, మరో ఆర్నెల్లు ఎక్స్ట్రార్డినరీ లీవూ పుట్టింటికి వెళ్ళటానికి, మళ్ళీ వచ్చి ఏ నాలుగయిదు నెల్లు యిటూ అటూ తిరుగుతుందో

నెలకో మూడురోజులు "క్యాషుఅల్" లీవు, తప్పదు కదా. మళ్ళీ మెటర్నిటీ లీవూ. ఆసంగతి ఏరాత్రో చెవినెయ్యటం, నేను చచ్చానురా భగవంతుడా అనటం, యిలా జరిగిందీ నాలుగేళ్ళూ. ఇంక చదువేమిటి నా మొహం.

భగవంతుడి దయవలన ఈ మధ్య పాపం "లాంగ్ లీవ్స్"కి అప్లయి చెయ్యటం మానేసింది. నాకూ యిప్పుడిప్పుడు కొత్త ఆర్థిక పరిస్థితులు చక్కబడటం పదిమంది పెద్ద స్నేహితులు (ఆడా, మగా) కలగటం జరిగాయి. నా భార్యకు చదువురాదనే విషయం నాకు చాలా హీనంగా కనిపించేది.

అదీగాక యింకో కారణం. మా ఆఫీసులో ఒక పెద్దమనిషి వున్నాడు. ఆయనకో ముప్ఫై ఏళ్లుంటాయి. "ఏం బ్రదర్ యింకా పెళ్ళి చేసుకోలేదూ?" అని ఒకసారంటే "మనకి అందమైనదీ, విద్యావంతురాలూ, అస్తివున్నదీ, తనకి తాను వుద్యోగం చేసుకుని సంపాదించుకోగల శక్తిగలదీ. ఈ నాలుగు క్వాలిఫికేషన్లూగల నవజవ్వని కావాలోయ్" అని నెమ్మదిగా, టీనీళ్లు గుటకేస్తూ సెలవిచ్చాడు. (ఆయన ఇంగ్లీషులో చెప్పేడనుకోండి). అది వినేటప్పటికి, నాకు నసాళం నెత్తిమీదకి రావటం సరిగదా మా ఆవిడకి ఈపై సుగుణాలలో, కనీసం ఏ ఒక్కటీ చెప్పగోదగ్గట్టు లేకపోవటం నన్ను చాలా ఏడ్పించింది.

ఆ సాయంకాలం కాఫీ కప్పూ సాసరు బద్దలవటంతోనూ, ఆ రాత్రి నిరాహార దీక్షతోనూ గడిచింది. నిరాహారదీక్ష లీరోజుల్లో పనిచేస్తే యింకేం? స్వరాష్ట్రాన్నే నిర్మించుకున్నవాళ్ళం. ఆవిడగారు వచ్చి రెండుసార్లు లేపిందనుకోండి. నేను లేవకపోవటం చూసి "ఏమండీ, భోజనమెందుకు చెయ్యరూ, కోపమెందుకొచ్చిందండీ" అని బ్రతిమాలాలనా? ఎబ్బే! "మానెయ్యండి. మీ కాకలేస్తే మీరే వస్తారు. ఇప్పుడే కొత్తగా ఓడ దిగొచ్చారా" ఇదీ దాని వరస.

నాకు ఒళ్లు మండుకుపోయింది.

"ఏమేవ్. ఇన్నాళ్ళూ ఎందు కెందుకని వూరుకున్నాను. నువ్వు చదువురాని మొద్దువి." పదహారు పళ్ళూ బయట పెట్టి—

"అందుకా ఈ నాగవల్లి అలక! ఇన్నాళ్లూ నాకు చదువొచ్చునని అనుకునే యిద్దరుబిడ్డల్ని కన్నారా! ఇంకా మూడో బిడ్డని కనటం తరవాయి."

ఓసి నీ తస్సాచెక్క. అదికూడానేమిటి కొంపతీసి. చదువు సంగతి మరచిపోయ్యాను. గుండెల్లో రాయి పడింది.

"నిజంగానే?"

"ఏం అబ్బరమా? ఇంకా దేవుడియ్యలేదు కానీ, లేకపోతే అదీ తయారయేది, ఈపాటికి"

"ఓసి నీ యిల్లు కూల. దేముడియ్యానక్కర లేదు, పొయ్యానక్కర్లేదు. ఈ వున్న సంత చాలు. నేను ఒకమాట చెపుతున్నాను. వేళాకోళంగాదు. నువ్వీరోజు లగాయతు చదువుకోవాలి."

"అరవైయ్యేళ్ళొచ్చి, చదువు నెత్తి కొట్టుకోనా అని, ఓ మూల సంసారం ఈదుకోలేక చస్తూంటే, చదువుట చదువు! లేవండి, తిండి తిందురు గాని."

"ఇదిగో, నేను 'సీరియస్'గా చెపుతున్నాను నువ్వు రేపట్నుంచి అక్కడ కాలేజీ వుంది. (కాలేజీ అంటే భయం. సకేమిరా వెళ్ళనంటుందని) కాదు. ఓ చిన్న బడివుంది ఇంట్లోనే. వాళ్లెంతో మంచివారు. ఆవిడ చాలాసార్లంది కూడానూ నిన్ను తీసుకు రమ్మని. స్కూలు ఫైనలు మూడేళ్లలో ప్యాసు చేయిస్తుందట."

"ఇదిగో అలాంటి గొడవలేం పెట్టకండి. అంత మోజుగా ఉంటే, బియ్యే పేసైన, ఏ కిరస్తానీ దాన్నో ఓదాన్ని తీసుకుని లేచిపోక పోయారా."

"చదువుకున్న వాళ్ళంతా కిరస్తానీ వాళ్లనేనా నీ అభిప్రాయం."

"మీరు వెయ్యి చెప్పండి, లక్ష చెప్పండి. నాకు చదువురాదు. నేను కాలేజీకి వెళ్ళను. మీరు కాళ్ళకో జోడూ, కంటికో జోడూ తగిలించుకుని, జట్టూ పట్టూ లేసుకుని, తిరగాలంటారు గాని, నాకలాంటివేం చాతకాదూ, అఖ్ఖర్లేదు."

"ఏమిట్రా మీవాదనా. చదువేమిటి, స్కూలేమిటి. ఏమిటా గొడవ అర్ధరాత్రి" ముసుగు సరిచేసుకుని అమ్మ లేచొచ్చింది.

సరే యింక బాగా అయిందని మనస్సులో అనుకుని—

"ఈ పీనుగతో ఎన్నాళ్లు కాపురం చెయ్యమంటావ్. దీనికో చదువూరాదు, సంధ్యారాదు."

"లేకపోతే బియ్యే ప్యాసయిందనుకుని పెళ్లాడేవేమిటానాడు? ఒళ్లు తెలియకుండా మసిలేవిన్నాళ్లూ?"

"అది నా పొరబాటే. ఇంత బొత్తిగా చదువురాని మొద్దనుకోలేదు. అదీగాక, నేను ఎలా చెబితే అలా వింటుందనుకున్నాను, యిన్నాళ్ళూ. ఎంత మొండి ఘటం? ఇక్కడే ఒక స్కూలుంది, వాళ్లు చాలా మంచివాళ్లు, చదువుకోవయ్యా అంటేఏమిటో పెద్దరాద్ధాంతం చేస్తోంది" అన్నాను.

"నా కెందుకీ లేనిపోని గొడవ. మీభార్యాభర్తలిష్టం వచ్చినట్టు చేసుకోండి." అని వెళ్ళిపోయింది, ఈ విషయం తన 'పోర్టుఫోలియో'కి రాదన్నట్టు.

"అర్ధరాత్రివేళ, ఈ మాయదారి గోలేమిటమ్మా. మీ యిష్టం వచ్చినట్టు చేయండి. నేను మాత్రం స్కూలుకి వెళ్ళను. కావలిస్తే, ఓ రెండు ముక్కలు మీరేచెప్పండి. అంతేకానీ, నేను మట్టుకి గుమ్మం కదలి వెళ్ళలేను, చాకిరీతో వూపిరి సలపక చస్తూంటేను. వచ్చేవి వూరగాయ రోజులు. ఆ తరవాత, హోరుని వానలు — దానికితోడు పిల్లలకి రోగాలు- ఈ గోలల్లో, నేనుట, స్కూలుకట. వెళ్ళాలిట! నేనమ్మోతగుసునని, మిస్సెస్కికి మల్లే!"

"అయితే ఛావు"-ముసుగెట్టుకుని పడుకున్నాను

నా ఒకరాత్రి వుపవాసం, ఒకరోజు మౌనవ్రతం ఆమెదగ్గరేమీ పని చెయ్యలేదు. "రేషన్లు తేవాలండీ, పిల్లాడికి మందయిపోయిందండీ, కొబ్బరి నూనెలేదండీ" ఇవీ కబుర్లు. ఇత్యాదులన్నీ నా మౌన వ్రతానికి భంగం కలిగించాయి. ఆవిడగారు శిఖముడెట్టి "సీరియస్"గా నాకేసి చూస్తే, నాకు నవ్వాగదుగా!

ఇక నిరాహారదీక్షా-అతికష్టంమీద మా ఆఫీసులో ఆ ముప్పై ఏళ్ళ జవ్వానుని మీద పౌరుషం కొద్దీ-ఆరాత్రి చచ్చీయెడి తిండి మానగలిగాను. లేకపోతే, మనం వుపవాస ముండటం కూడానా.

* * *

ప్రభాకర్ తరువాత ఒకటి రెండుసార్లడిగాడు.

"ఏం బ్రదర్, మీ ఆవిడని లావణ్యదగ్గర చేర్పించావా" అని.

"అదే చూస్తున్నానురా, మా ఆవిడ హెల్తు ఈ మధ్య కొస్త బాగులేదు. ఈ ఎండలు కొస్త తగ్గితే చేరుద్దామని-నా ఆలోచన" అన్నాను.

ఎండలు తగ్గాయి-వానలు కురిశాయి. మంచులు కూడా పడ్డాయి. కాని మా యింటికే చలనంలేదు.

* * *

ఒకసారి లావణ్య — ఆమె భర్త మురళీ మ్యాటినీ నుంచి వస్తున్నారు. నేను మొదటి ఆటకి వెడుతున్నాను.

"ఏమండోయ్. నమస్తే. మీరు మళ్లీ రాలేదే. మీవారిని తీసుకొస్తానంటిరిగా?"

"ఏమిటోనండి ఈ మధ్య మా మామగారు స్వర్గస్థులయ్యారూ (ఆయనపోతే భూమికిలోటేమిటని) ఆ విచారంలో ఎక్కడికీ కదలటం లేదు ఆవిడగారు. కొన్నాళ్లు ఆగి తీసుకొద్దామనీ చూస్తున్నాను" అన్నాను. వాళ్లు నన్ను పరామర్శించటం ప్రారంభించారు! హరి భగవాన్ అనుకున్నాను.

ఈ విధంగా యింకో ఏడు సునాయాసంగా గడచింది. మా ఆవిడ "క" గుణింతంలోనే వుంది. లేక "ఆ" గుణింతంలోకి వెళ్ళిందో తెలియదు.

* * *

నా భార్యకి చదువురాకపోవటం, పట్టి పల్లెటూరి రకంగా వుండటం, నాకుచాలాకష్టంగా కనిపించింది. సర్కారు వారికీ, నేను కొస్త తెలివయిన వాణ్ణని కాబోలు, ప్రమోషను యిచ్చారు. ఏమయినా, విందులూ, సన్మానాలు 'ఎట్ హోం'లూ అయితే మా దంపతుల పేర్న కూడా కార్డ్సు వచ్చేవి. అందరూ తమ భార్యలని వెంటేసుకుని రావటం, నేను ఒంటిగాడిని, చేతులు వేళ్ళాడేసుకుని తయారవటం చాలా అవమానంగా తోచింది. కనీసం

స్పూను పట్టుకోవటమన్నా తెలియని ఆమెను ఏ ముఖంతో తీసుకెళ్ళాలి? ఏమయినా సరే యేదో ఒక వుపాయమాలోచించాలి. పిల్లలంటే యిద్దర్ని కన్నది కాని, దాని వయస్సేమంత మించిపోలేదు. దానితోటి వాళ్లెంతమంది చదువుకోవటంలేదూ. ఏమయినాసరే ఈ విషయంలో పట్టుపట్టాలనుకున్నాను.

ఇట్లుండ నొకానొక దినంబున—

ఆ రోజు ఆదివారం. ప్రభాకరం యింటికి వెళ్ళాను ప్రూసుపోక. వాళ్ళావిడదయ వల్ల ఒక ప్లేటు పులిహోరా, ఒక కప్పు కాఫీ ఎక్కించి హస్కాలజీలో పడ్డాం. వాళ్ల బాబ్జి చేసే అల్లరీ, వాడు చదువంటే లక్ష్యపెట్టక పోవడం యిత్యాది విషయాలు చెబుతున్నాడు. మాటల సందర్భంలో, "మీ ఆవిడ చదువెంతవరకూ వచ్చిందోయ్" అన్నాడు.

"అడిగావూ. మరచిపోయావనుకున్నాను. ఏం చెప్పాలబ్బాయ్. ఆవిడగారిని ఒప్పించటం నా తరం గాదు."

"ఏమయిందేం?"

"నాకిప్పుడు చదువెందుకంటుంది. అదీగాక నేను ససేమిరా గుమ్మం కదలను, కావలిస్తే మీరే ఓ ముక్క తీరుబడి చేసుకు చెప్పండి అంటుంది. ఏం చెప్పమన్నావ్. మనకి తీరుబడి ఎక్కడయ్యా. ప్రొద్దుటపోతే, రాత్రి కొంపెప్పుడు చేరుకుంటామో తెలియదాయె. అదీగాక, మనం చెపితే చదువు లొస్తాయిటయ్యా వీళ్ళకి."

"అయితే ఏం చేస్తానంటావు?"

"ఏం లేదబ్బాయ్. నాకు చాలాపట్టుగా వుంది. ఏమయినాసరే, దానికి చదువుచెప్పించి తీరాలి. ఏదయినా వుపాయమాలోచించు"

"నేనేం చెప్పేది, లావణ్యనే అడుగుదాం" అన్నాడు.

"సరి. అక్కడికూడా ఎందుకీ గొడవ."

"నీకు తెలియదు! వాళ్ళు చాలా మంచి వాళ్ళు. ఇందులో పోయిందేముంది. ఒకసారి వాళ్ళింటికెళ్ళొద్దాము. చాలారోజులైంది. వెళ్లి" అన్నాడు.

* * *

సాయంకాలం నేనూ, ప్రభాకర్, మురళీ, లావణ్య వాళ్ళ డాబా మీద కూర్చున్నాము. ఒక అరగంట సేపు ఆ కబుర్లూ, ఈ కబుర్లూ నడిచాయి, 'చా' కప్పుల మీద. ప్రభాకర్ చెప్పేడు సంగతంతా.

"ఇప్పుడు మీ సలహాకోసం వచ్చాం" అన్నాడు.

"మీఆవిడనికూడా తీసుకురాకపోయ్యారూ నేనే చెప్పుదునూ" అంది నాకేసి చూసి.

"సరి సరి. ఆవిడ గుమ్మందాటి వస్తే ఈ గొడవంతా యెందుకూ."

"ఓహో అట్లనా."

మురళి అన్నాడు, "మిష్టర్ రావ్, మీరిట్లా ఎందుకు చెయ్యరూ."

"ఎట్లా?"

"మా యింటిపక్క ఒక బ్లాక్ ఖాళీ అయింది. చీప్ రెంట్. మీరు యిక్కడికి షిఫ్టయి వచ్చెయ్యండి. దగ్గరగా వుంటారు. లావణ్య కూడా తరచు వస్తూంటుంది. అప్పుడు మంచిమీద ఈ ప్రయత్నం చెయ్యవచ్చు."

"దేర్ యు ఆర్! ఆ యిల్లెట్లా వుంది? మాకు సదుపాయంగా వుంటుందా?"

"ఓ. ఫష్టుక్లాస్‌గా వుంటుంది."

"అయితే యిప్పించండి. రెండు మూడు రోజుల్లో వచ్చేస్తామ"న్నాను.

"దీనికి మీఆవిడ అభ్యంతరమేముండదు కదా."

"అభ్యంతరమెందుకూ, ఇప్పుడా యిల్లు బావుండలేదని ఆవిడే అంది. పైగా ఆఫీసుకి దూరం కూడానూ."

"అయితే మీ ప్లాను ఒకటో రకంగా వుంటుంది. వెంటనే, మీఆవిడతో చెప్పి, షిఫ్టయిపొండి. ఏం ప్రభాకర్, ఏమంటావ్" అంది లావణ్య.

"ఓ, భేషుగ్గావుంది. వచ్చేయండోయ్. మీ ఆవిడ కోరికా తీరుతుంది. మంచి యిల్లు దొరకటంవల్ల—నీకోరికా తీరుతుంది లావణ్య దయ వల్ల" అన్నాడు ప్రభాకర్.

"మరి పోదామా" అన్నాను.

"వెళ్దాం" అని లేచాడు.

* * *

ఎలాగయితేనేం ఇల్లుమార్చాం. మురళితో

స్నేహం అభివృద్ధి అయింది. అన్నదమ్ముల్లా మసిలేవాళ్ళం. మాయింటికి, కష్టానికీ, సుఖానికి వాళ్లు ఆసరా అయ్యేవారు. వాళ్లు డబ్బున్నవాళ్ళయినా— ఆమె ఎంత చదువుకున్నదయినా, వీసమెత్తయినా గర్వం లేకపోవడం, 'చెల్లీ, చెల్లీ' అని మాఆవిడని సంబోధించడం, మా ఆవిడలోని పూర్వాభిప్రాయాలు మారడం ప్రారంభించాయి. ఒకటి రెండుసార్లు నా దగ్గరే, ఆవిడని గురించి మంచిగా చెప్పడం ప్రారంభించింది. కొంచెం తిక్క తిరుగుతూందిరా అని సంతోషపడ్డాను.

* * *

ఆవేళ సెలవుదినం. సాయంకాలం. మేము మురళి యింటికి వెళ్ళాం, కాలక్షేపానికి. మురళీ నేనూ వరండాలో కూర్చున్నాం, చెస్సేసుకుని.

లావణ్య, మాఆవిడా, పిల్లలూ హాలులో కూర్చున్నారు.

"చెల్లమ్మా చూడు. నేను అన్నానని మరోలాగ అనుకోకు. ఈరోజుల్లో చదువు రానివాళ్లెందుకూ పనికిరారు, మగవాడు కానీ- ఆడది కాని. ఆడదై పుట్టటం, మగడింటికి వెళ్ళటం, పిల్లల్ని కనడం— వంట వండడం— అంట్లు తోమడం- ఇవే కాదు ముఖ్యమయిన పనులు. ఇవి కూడా ఒక కర్తవ్యమే అనుకో. కాని, వీటన్నిటికంటే ముఖ్యమైనపని యింకొకటుంది. అది చదువు. మనిషై పుట్టడంవల్ల లాభమేమిటి? మనం పశువులకంటె తెలివయిన వాళ్లుగా వుంటామనే కదా. ఆ తెలివితేటలు యెలావస్తాయి? చదువువల్ల. విజ్ఞానం కావాలి మనమంతా బాగుపడాలంటే. ఏమీచదువుకోని శ్యామల వేరు-చదువుకుని, ఏ బియ్యేవో ప్యాసై కాపురంచేస్తూన్న శ్యామల వేరు. ఆ రోజున నీ భర్తకి యెంత వుత్సాహంగా వుంటుంది? నీవంటే యెంత గౌరవంవుంటుందో ఆలోచించు. నీమట్టుకి నీకే ఒక కొత్త ధైర్యం వస్తుంది. మనం చదువుకోకపోవటంవల్లనే, ఒక బానిసకి మల్లే, మగవాడిమీద ఆధారపడవలసి వచ్చింది. చదువొచ్చిన నీకు హాయిగా కావలిస్తే వుద్యోగం లభిస్తుంది. ఏ చెయ్యింగినా కాలాంగినా అంతెందుకూ మీసంసారం ఇంకా అభివృద్ధి కావచ్చు. అటువంటప్పుడు నీవుకూడా ఏ మూడునాలుగు వందలో సంపాదిస్తూ నీ భర్తకి ఆసరాగావుంటే, జీవితమెంతహాయిగా గడుస్తుందీ?

"తక్కిన దేశాలలో చూడు నూటికి తొంభై మంది ఆడవాళ్లు చదువుకున్నవాళ్ళూ హాయిగా వుద్యోగాలు చేస్తున్నవాళ్ళూను. ఐతే వాళ్ళందరూ నీతిలేని వాళ్ళేనా? చదువుకున్నంత మాత్రాన స్త్రీలు నీతి పోగొట్టుకుంటారనుకోవటం శుద్ధ పొరబాటు. రేపు మీ పిల్లకి చదువు లేకపోతే యెవడేనా పెళ్ళి చేసుకుంటాడా?

"ఈ బొమ్మలుచూడు. ఇది ఈజిప్టుదేశం. ఈ దేశంకూడా, మన దేశానికి మల్లే చాలా వెనుకబడి వుండేది. ఇప్పుడక్కడి ఆడవాళ్లు నూటికి అరవైమంది చదువుకున్నవాళ్ళే. ఇది చైనా దేశం. ఈ దేశంకూడా చాలా కష్టాలని అనుభవించింది. ఇక్కడి ఆడవాళ్లు, మన వాళ్ళకి మల్లే చాలా హీనస్థితిలో వుండేవారు. ఇటీవల ఈ దేశానికి స్వరాజ్యం వచ్చింది మన దేశానికి మల్లే. ఇప్పుడు అక్కడి గవర్నమెంటు వారు స్త్రీల చదువుకోసం యెంత కృషి చేస్తున్నారో చూడు. ఈ బొమ్మలు చూడరాదూ, ఈముసలిదానికి అరవైయేళ్లకు తక్కువ ఉండవు. చిన్న పిల్లలతో సమానంగా కూర్చుని, ఎలా చదువుతుందో? వీళ్ళంతా చూడు. వీళ్లలో ముప్ఫై నలభైఏళ్లకి తక్కువ ఆడవాళ్లెవరేనా వున్నారా? వాళ్లంతా ఇప్పుడు చదువుకుంటున్నారు. ఇంకా చూడు. ఈ పిల్లలు, వీళ్లు గుడ్డివాళ్లు. అలాగని చదుకోవటం మానారా! గుడ్డివాళ్లుకూడా చదువుకోవటానికి ప్రభుత్వం కృషిచేస్తూంది. వాళ్లు చదువుకునే పద్ధతివేరు. ఇవన్నీ నేను చూపిస్తూంటే నీ కాశ్చర్యం కలగవచ్చు. మన ఖర్మం చాలక, స్వరాజ్యం వచ్చిందన్నమాటే కాని మన దేశంలో స్త్రీల చదువుపట్ల యెటువంటి శ్రద్ధా కనిపించదు. ప్రభుత్వానికి బుద్ధివుంటే ఈ పాటికి, ఆ దేశాలలోలాగా యిక్కడకూడా తప్పని సరిగా చదువుకోవాలని శాసించి, తగిన వసతులని కల్పించేది. కాని ఎన్ని శాసనాలు చేసినా, మనలో మనస్థయిర్యం, ఉత్సాహం వుండాలి. అది లేనప్పుడు ఏ గవర్నమెంటూ



హిందీ తార నూతన్

ఏం చెయ్యలేదు. ప్రభుత్వం ఈ మధ్యనే ఉత్తరువు చేసింది, పురుషులతో సమానంగా, స్త్రీలకు నూటికి ఏభై వుద్యోగాల చొప్పున యివ్వవలసిందని. చదువుకున్న స్త్రీకి దొరకని ఉద్యోగమంటూ లేదు.

"పోలీసుల్లో సైన్యంలో, విమానాలమీద, ఓడలలో, రైళ్లలో టికట్ యిన్స్పెక్టర్లుగా ఆఫీసుల్లో గుమాస్తాలుగా బళ్లో టీచర్లుగా హాస్పిటళ్లలో డాక్టర్లుగా ఏ వుద్యోగం కావాలంటే ఆ వుద్యోగం దొరుకుతుంది, మనంచదువుకోవాలి గాని.

"ఇంకా చెప్తాను. మన దేశమే తీసుకో. మన ప్రధాన మంత్రి నెహ్రూ, ఆయన పేరు వినే వుంటావు. ఆయన చెల్లెలు విజయలక్ష్మిపండిట్ ఆమె ఈరోజున అమెరికా దేశంలో మన దేశం తరఫున రాయబారిగా పనిచేస్తూంది. అది ఎంత పెద్ద ఉద్యోగమో తెలుసునా? అటువంటి వుద్యోగం అందరికీ యివ్వరు. ఎంత చదువుకున్నా సరే. అటువంటి పనామె చేస్తూందంటే ఆమె తెలివితేటలు వూహించు. ఇంకా మన దేశానికి ఆరోగ్యశాఖా మంత్రి,ఆమెకూడా ఆడదే. ఇంకా అనేక రాష్ట్రాలలో స్త్రీలు చాలా పెద్దపెద్ద వుద్యోగాలలో వున్నారు. వీళ్ళంతా యెలా పైకివచ్చారంటావు? చదువూ, తెలివితేటలవల్ల. ఎల్లకాలం మనం పేడ తెచ్చి పిడకలనే వేసుకుంటూ కూర్చుంటామంటే కుదరదు. పేడ చేసినన్నాళ్లు చేశాం. ఇప్పుడు చదువుకుని పేడ అనే పదార్థం యెరువులకి పనికివస్తుంది, దానిని పిడకలు చెయ్యకండర్రా అని బోధించాలి, మనకంటే తెలివి తక్కువవాళ్ళకి. నీ భర్త చాలా మంచివాడు. నువ్వు అదృష్టంకొద్దీ సంపాదించావు. నువ్వు చదువుకో అతడెండ సంతోషిస్తాడోను! నువ్వు చదువుకుని, నీ పిల్లలకి కూడా చెప్పుకోవచ్చునే హాయిగా."

"అవునక్కయ్యా. నువ్వు చెప్పిన మాటలు నిజం. నాకు చదువుకోవటమంటే పెద్ద బెంగనిపించేది. ఇప్పుడునువ్వన్నావుగా, ఇంకా బెంగపోయింది. చదువుతాను రేపటినుంచి. మరి నేను అ ఆ లు కూడా మర్చిపోయానే."

"అదీ అలా రా దారికి! నువ్వు చదువుకుంటానంటే "అ ఆ" లెంతసేపు. అవే వస్తాయి నిముషంలో. మరదిగారూ రండి! రండి. వొప్పించాను. మీ భార్యామణిగారిని."

"విన్నాం విన్నాం. వుపన్యాసం బాగా దంచేశావు."

"మరేం చెయ్యనూ. మరిదిగారికోసం కష్టపడాలిగా."

"పడు పడు. మరిది మంచి బహుమానమిస్తాడు" అన్నాడు మురళి.

"ఓ తప్పకుండా. నువ్వు కృషి చెయ్యాలి గాని, బహుమానాలకే లోటా."

ఆ రోజునుంచి శ్యామల ఒక రకమయిన పట్టుదలతోనూ, శ్రద్ధతోనూ చదివింది. రెండేళ్ళు తిరిగాయి. లావణ్య మా ఆవిడని, పది పదిహేనుమంది పిల్లలనీ ఆలీఘుడ్ తీసుకు వెళ్ళి, మెట్రిక్ ప్యాసుచేయించింది. ఇవాళ ఆమె "మిసెస్ శ్యామలాదేవి, బి. ఏ. బి. టి." గవర్నమెంటు గరల్స్ హైస్కూల్లో వుపాధ్యాయిని. నా పంతం నెగ్గినందుకు నాలో నాకే గర్వంగావుంది. లావణ్య కృషికి ఆమె ఆదరానికీ, మా ధన్యవాదా లర్పించాము. ఆమె

స్నేహం అభివృద్ధి అయింది. అన్నదమ్ముల్లా మసిలేవాళ్ళం. మాయింటికి, కష్టానికీ, సుఖానికి వాళ్లు ఆసరా అయ్యేవారు. వాళ్లు డబ్బున్నవాళ్ళయినా- ఆమె ఎంత చదువుకున్నదయినా, పీసమెత్తయినా గర్వం లేకపోవడం, 'చెల్లీ, చెల్లీ' అని మాఆవిడని సంబోధించడం, మా ఆవిడలోని పూర్వాభిప్రాయాలు మారడం ప్రారంభించాయి. ఒకటి రెండుసార్లు నా దగ్గరే, ఆవిడని గురించి మంచిగా చెప్పడం ప్రారంభించింది. కొంచెం తిక్క తిరుగుతూందిరా అని సంతోషపడ్డాను.

* * *

ఆవేళ సెలవుదినం. సాయంకాలం. మేము మురళి యింటికి వెళ్ళాం, కాలక్షేపానికి. మురళీ నేనూ వరండాలో కూర్చున్నాం, చెస్సేసుకుని.

లావణ్య. మాఆవిడా, పిల్లలూ హాలులో కూర్చున్నారు.

"చెల్లమ్మా చూడు. నేను అన్నానని మరోకలాగ అనుకోకు. ఈరోజుల్లో చదువు రానివాళ్లెందుకూ పనికిరారు, మగవాడు కానీ- ఆడదికాని. ఆడదై పుట్టటం, మగడింటికి వెళ్ళటం, పిల్లల్ని కనడం— వంట వండడం— అంట్లు తోమడం- ఇవేకాదు ముఖ్యమయిన పనులు. ఇవి కూడా ఒక కర్తవ్యమే అనుకో. కాని, వీటన్నిటికంటే ముఖ్యమైనపని యింకొకటుంది. అది చదువు. మనిషై పుట్టడంవల్ల లాభమేమిటి? మనం పశువులకంటె తెలివయిన వాళ్లుగా వుంటామనే కదా. ఆ తెలివితేటలు యెలావస్తాయి? చదువువల్ల. విజ్ఞానం కావాలి మనమంతా బాగుపడాలంటే. ఏమీచదువుకోని శ్యామల వేరు- చదువుకుని, ఏ బియ్యేవో ప్యాసై కాపురంచేస్తూన్న శ్యామల వేరు. ఆ రోజున నీ భర్తకి యెంత వుత్సాహంగా వుంటుంది? నీవంటే యెంత గౌరవంవుంటుందో ఆలోచించు. నీమట్టుకి నీకే ఒక కొత్త ధైర్యం వస్తుంది. మనం చదువుకోక పోవటంవల్లనే, ఒక బానిసకి మల్లే, మగవాడిమీద ఆధారపడవలసి వచ్చింది. చదువొచ్చిన నీకు హాయిగా కావలిస్తే వుద్యోగం లభిస్తుంది, ఏ చెయ్యోంగినా కాలాంగినా అంతెందుకూ మీసంసారం ఇంకా అభివృద్ధి కావచ్చు. అటువంటప్పుడు నీవు కూడా ఏ మూడునాలుగు వందలో సంపాదిస్తూ నీ భర్తకి ఆసరాగావుంటే, జీవిత మెంతహాయిగా గడుస్తుంది?

"తక్కిన దేశాలలో చూడు నూటికి తొంభై మంది ఆడవాళ్లు చదువుకున్నవాళ్ళూ హాయిగా వుద్యోగాలు చేస్తున్నవాళ్ళూను. ఐతే వాళ్ళందరూ నీతిలేని వాళ్ళేనా? చదువుకున్నంత మాత్రాన స్త్రీలు నీతి పోగొట్టుకుంటారనుకోవటం శుద్ధ పొరబాటు. రేపు మీ పిల్లకి చదువు లేకపోతే యెవడేనా పెళ్ళి చేసుకుంటాడా?

"ఈ బొమ్మలుచూడు. ఇది ఈజిప్టుదేశం. ఈ దేశంకూడా, మన దేశానికి మల్లే చాలా వెనుకబడి వుండేది. ఇప్పుడక్కడి ఆడవాళ్లు నూటికి అరవైమంది చదువుకున్నవాళ్ళే. ఇది చైనాదేశం. ఈ దేశంకూడా చాలా కష్టాలని అనుభవించింది. ఇక్కడి ఆడవాళ్లు, మన వాళ్ళకి మల్లే చాలా హీనస్థితిలో వుండేవారు. ఇటీవల ఈ దేశానికి స్వరాజ్యం వచ్చింది మన దేశానికి మల్లే. ఇప్పుడు అక్కడి గవర్నమెంటువారు స్త్రీల చదువుకోసం యెంత కృషి చేస్తున్నారో చూడు. ఈ బొమ్మలు చూడరాదూ, ఈముసలిదానికి అరవైయేళ్లకు తక్కువ ఉండవు. చిన్న పిల్లలతో సమానంగా కూర్చుని, ఎలా చదువుతుందో? వీళ్ళంతా చూడు. వీళ్లలో ముప్ఫై నలభైఏళ్లకి తక్కువ ఆడవాళ్లెవరేనా వున్నారా? వాళ్లంతా ఇప్పుడు చదువుకుంటున్నారు. ఇంకా చూడు. ఈ పిల్లలు, వీళ్లు గుడ్డివాళ్లు. అలాగని చదుకోవటం మానారా! గుడ్డివాళ్లుకూడా చదువుకోవటానికి ప్రభుత్వం కృషిచేస్తూంది. వాళ్లు చదువుకునే పద్ధతివేరు. ఇవన్నీ నేను చూపిస్తూంటే నీ కాశ్చర్యం కలగవచ్చు. మన ఖర్మం చాలక, స్వరాజ్యం వచ్చిందన్నమాటే కాని మన దేశంలో స్త్రీల చదువుపట్ల యెటువంటి శ్రద్ధా కనిపించదు. ప్రభుత్వానికి బుద్ధివుంటే ఈ పాటికి, ఆ దేశాలలోలాగా యిక్కడకూడా తప్పని సరిగా చదువుకోవాలని శాసించి, తగిన వసతులని కల్పించేది. కాని ఎన్ని శాసనాలు చేసినా, మనలో మనస్థయిర్యం, ఉత్సాహం వుండాలి. అది లేనప్పుడు ఏ గవర్నమెంటూ

ఋణాన్ని ఏ విధంగానూ తీర్చుకోలేము మేము.

నేనొకరోజున మా ఆవిడని సలహా అడిగాను.

"లావణ్య యింత కష్టపడింది కదా, నీ చదువు విషయంలో శ్రద్ధవహించి, మరి ఆమెకేం బహుమానమియ్యాలి? ఆవిడగారు మన దగ్గర ఫీజు కూడా తీసుకోవడానికి నిరాకరణ చూపించిందే."

"అవును. దానికంతా వేరేవుంది. తరవాత చెప్తాను."

"ఏమిటి కథ."

"ఏంలేదు. రేపు మీరే చూద్దురుగాని" అంది నవ్వుతూ.

ఆరోజు విజయదశమి. మా బేబీకి రెండేళ్లు నిండాయి. ఆవేళ యిల్లు చాలా అలంకరించింది శ్యామల. మురళి దంపతులని విందుకు పిలిచాం. భోజనాలు, టీలు అయాయి. మా ఆవిడ, లావణ్య గదిలో అలంకరించుకుంటున్నారు. బేబీని కూడా చాలా అలంకరించారు. ఏవో గుసగుసలూ నవ్వులూనూ.

మా ఆవిడ, బేబీని చంకలో, కొబ్బరి, అరటి, ఆపిల్సు పళ్లతో సహా పళ్ళాన్ని ఒక చేత్తో, నిన్న కొన్న సిల్కు చీర, బ్లౌజు యింకొక చేత్తో పట్టుకుని తయారైంది. ఆవిడ వెనకాల లావణ్య కూడా వచ్చింది.

"ఏదో చాలా ఆట్టహాసంగా వున్నారే, అక్క చెల్లెళ్ళూ" అన్నాను.

"మీరా రోజున ఏమన్నారూ-మా ఆవిడకు చదువు బాగా చెప్పి, బియ్యే ప్యాసు చేయిస్తే బహుమానాలకేం లోటన్నారు అవునా!"

"కాకేమి. లావణ్యని చెప్పమను. ఏం బహుమానం కావాలో"

"చెప్పమన్నారా?" అంది మా ఆవిడ.

"చెప్పు. నేనేమన్నా వెనక్కి తీస్తాననుకొన్నావా?"

"మరిదిగారు, అలా వెనక్కు తీసేవారు కారా?"

"అక్కచెల్లెళ్ళిద్దరూ ఒకటయినప్పుడు-మా తమ్ముడేనా అంత వెనక్కు తీసేది" అన్నాడు మురళి నవ్వుతూ.

"అయితే చూడండి. ఈ రోజు నుంచి మన



"ఆవారా" హిందీ చిత్రంలో నర్గీస్

పాపాయి లావణ్యది. తెలుసా. అక్కకి పిల్లలియ్యలేదు భగవంతుడు. పిల్లలంటే యెంత ముచ్చట పడిపోతుందో, మన పాపాయిని ఒక నిమిషమైనా వదలకుండా ఎలా చూస్తోందో చూశారా. మనం చేసే బహుమానాలు డబ్బు దస్కాలతో కావు. వాటికి విలువలేదు. మనకి ముగ్గురు పిల్లలున్నారు. అందుచేత, ఈ బేబీని సంతోషంతో లావణ్య చేతిలో పెడదాం రండి" అంది.

"ఒరే బహుమానం యిస్తున్నావు అక్కకు! సరే మీరంతా ఒక్కటయినప్పుడు నేనేనా వేరు? లేవోయ్ మురళీ" అన్నాను.

మురళీ లావణ్య ఒకప్రక్క నిలుచున్నారు. నేనూ మా ఆవిడ, పిల్లవాణ్ణి, చీర, పళ్లు అందిచ్చాము. పిల్లవాణ్ణి అందుకుని, లావణ్య "ఏం బాబూ అచ్చంగా తండ్రి పోలికే!"

వాడు నవ్వుతూ లావణ్య పమిటలాగటం ప్రారంభించాడు.